

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్ కీ జై! సద్గురు శ్రీసాయినాథుని శరద్బాబూజీ కీ జై!
గురుకృప
సనాతనము - శాశ్వతము
గురుపూర్ణిమ సంచిక



## మన లక్ష్యాన్ని చేరడానికి పుస్తక జ్ఞానం మాత్రమే సరిపోతుందా?

**గురుబంధువు :** గురువుగారూ! 'సద్గ్రంథాలు చదువు' అని బాబా చెప్పారని ఒక చోట వస్తుంది. అదే విధంగా రేగేతో, పుస్తకాలలో ఏముంది? అందరూ అందులో బ్రహ్మం ఉందని అనుకుంటారు అని అన్నారని కూడా వస్తుంది కదా! ఆ రెండింటినీ కో-రిలేట్ చేసుకోవడం ఎలాగండీ?

**గురువుగారు :** పుస్తకాల్లోనే అంతా ఉంది అనుకునేవాడికి, పుస్తకాల నాలెడ్జ్ ఉండేవాడికి, "పుస్తకాల్లో ఏముందిరా? బ్రహ్మం కాదు, భ్రమ" అన్నారు. అట్లా కాకుండా, బాబా పట్ల మన అవగాహన పెంచుకోవాలంటే సద్గ్రంథాలు చదువుకోవాలి. ఇది, అంతవరకే దాని యొక్క పర్పస్. పుస్తకాలు పరమార్థం కాదు, ఒక సాధనంలాంటివి. సాధనంలాగా ఉపయోగపెట్టుకుంటే మంచిది, లేకపోతే అవే నిన్ను భ్రమలో పడేస్తాయి అన్నారు.

**గురుబంధువు :** 'సద్గ్రంథాలలో లేనివి బాబా పరంగానే ఉండాలా సార్? లేకపోతే ఏవైనా... ఎట్లా ఐడెంటిటీ చేస్తాము, ఏది 'సద్గ్రంథం అని?

**గురువుగారు :** బాబాపట్ల మన అవగాహన పెంచేటువంటిది ఏదైనా సద్గ్రంథమే. చదివేటపుడు మనకు అర్థమైపోతుంది. పెంచుతుందా లేదా క్లాష్ క్రియేట్ చేస్తుందా అని. క్లాష్ క్రియేట్ చేస్తుంటే తీసి అవతల పారేయండి. అది ఎంత గొప్పవాళ్ళు వ్రాసినా కావచ్చు. ఎంతదైనా కావచ్చు. మనకు కాదది. మెడికల్ షాపులో ఎన్నో మందులున్నాయి. మనకేం జబ్బో అది తీసుకోవాలి తప్పితే, వాడికెవడికో బ్రహ్మాండంగా జబ్బు తగ్గిపోయింది, బ్యూటీఫుల్ మెడిసిన్ అని వేసుకుంటే, ఏమవుతుంది? పుస్తకం తప్పు కాదది, మందు తప్పు కాదు, ఆ జబ్బు ఉండేవాడికి అది మంచిది. నీకు కాదు. నీ జబ్బుకి మందు 'బాబా' కాబట్టి ఆ మందు వేసుకుంటావు.

**గురుబంధువు :** ఒక్కోసారి భయమేస్తుంది సార్! అంటే ఇవన్నీ చదివితే... ఇప్పటికే మనకు కాన్సెప్ట్ చాలా ఉన్నాయి. ఇవన్నీ చదివితే ఇంకెన్ని కాన్సెప్ట్స్ ఎక్యుములేట్ చేసుకుంటామోనని...


**గురువుగారు :** అందుకనే ఎక్కువ కాన్సెప్ట్స్ ఎక్యుములేట్ చేసుకొని, కన్‌ఫ్యూజ్ కావద్దు. నీకు అనుకూలంగా ఉండేటువంటిది చేసుకో. నిజంగా ఒక్క పుస్తకం పట్టుకొని, దాంట్లో ఎంతో ఆలోచించి తెలుసుకోవచ్చు. అంతమాత్రంచేత ఇవే చదవాలి, అవి చదవకూడదు అనేటువంటిది కూడా తప్పు. Always be open. But while reading itself we know whether these concepts are coming in clash with this. This is our goal. This is our purpose and all these things that we do should push us towards our goal. అది తెలుసుకొని, దానిలో discrimination ఉండాలి. లేకపోతే indiscriminate study

సంపుటి : 25
సంచిక : 3

జూలై 13
2022



గురుకృప



# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

\- శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో



4 పథగామి
\- గురుకృప

6 STEERING... CARING...
\- సుష్మావెంకట్, చెన్నై

11 పూజ్యశ్రీబాబూజీ సత్సంగ భాషణం
\- సాయిపథం, శిరిడీ.

29 గురుకృపాలహరి
\- గురుకృప

నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో - గురుబంధువులు

GURUKRUPA
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



## పథగామి

**గురుదర్శనము :** గురుదర్శనం అంటే కేవలం గురువును బాహ్యంగా చూడటమే అని సరిపోబెట్టుకునే పని లేదు. సద్గురువు అనబడేవారు కేవలం శరీరానికి, కాలానికి పరిమితమైన వారు కారు. వారి నిరంతరత్వాన్ని అనుభూతికి తెచ్చుకోవడమంటే భగవంతుని నిరంతరత్వంతో రమించడమే. అభేదమైంది ఒకటి ఉందని, సమర్పణతో దానియందు ఉన్నపుడు ఆ అనంతత్వపు అనుభూతి అందుతుందని సుస్పష్టంగా రుజువులనదగిన వాటితో సహా నిర్ధారించేదే గురుదర్శనం.

సద్గురు దర్శనము అత్యంత మహిమోపేతమైనది. వారి చూపుల నుండి జాలువారే అవ్యాజ ప్రేమ అంతరంతరాలలో చెలరేగే జీవితపు పెనుగాడ్పుల నుండి సేదదీరుస్తుంది. మనల్ని మెలిపెట్టి ఊపిరాడనీయని బలీయమైన మోహబంధాలు కాస్త సడలి ఆ దివ్యస్పందన రుచి తెలుస్తుంది. మనను మనం సక్రమంగా అర్థం చేసుకొని సమస్త ప్రకృతితో ఎలా సమన్వయంగా మెలగాలో మేలుకొలుపై అందిస్తుంది. సద్గురుని సన్నిధిన పరివేష్టించిన సత్యప్రభావం, దైవీయమైన తేజస్సు, నిగూఢమైన ప్రశాంతతా, నిర్భీతి అనుభవించిన వారికే తెలుస్తుంది. అలా చూచినపుడు భౌతిక రూపానికి ఉన్న ప్రాధాన్యత స్పష్టమవుతుంది. ఇంద్రియ నిగ్రహులై శరీరపు పరిమితులను, ప్రకృతి పరిమితులను వారు అప్రయత్నంగా అధిగమించడం, తద్వారా వారి సన్నిధి చేసే మహాద్భుతాలను కళ్ళారా చూచినపుడు కలిగే ఆనందం, పరమోత్సాహం వారి చూపులోని కరుణా, వారి మాటకున్న శక్తి ఆ సాన్నిధ్యంలో విరయించే దివ్యజ్ఞానమూ, మానవ స్వభావాలను రూపుమాపి వారనుగ్రహించే ఆధ్యాత్మిక స్వేచ్ఛ స్వయంగా అనుభవించవలసిందే కాని మాటలకు అందేది కాదు. అక్కడ మన అర్హతలతో పని లేదు. మంచిచెడులతో పని లేదు, మిడిమిడి జ్ఞానంతో పనిలేదు. అలా ఆ దివ్య ప్రేమ మనలను తడిపేస్తూ ఉండగా అంతరంతరాలలో ఏదో అలౌకికమైన హాయి ('**హాయి**' అంటేనే 'సాయి' కదా) కూరుకుంటుంది. ఆనందపు ఊట ఊరుతుంది. గురుసన్నిధిలోని పవిత్రత, దివ్యతను వెదజల్లే ఆ ఆనందతత్వం, లక్ష్యం, గమ్యం పట్ల వారికి గల సమగ్ర అవగాహన, పరహితము, సమదర్శనము. కాలాతీత జ్ఞానము, త్రికాలజ్ఞత, సర్వజ్ఞత శిష్యులను ఎంతగానో ఆకర్షిస్తుంటాయి. శిష్యుడు తనలోని  చైతన్యాన్ని బయట సద్రూపంగా దర్శించి పరవశుడౌతాడు.

**స్వస్వరూప దర్శనమివ్వుమో సాయి :** అలా స్వస్వరూపం పట్ల ఎరుకకు సహాయకారిగా గురువుంటారు. లేకుంటే మనం మనని అహంకారపూరితంగా చూసుకోవటం జరుగుతుంది తప్ప భగవద్వాహికగా